# కస్తూరి!

* రచన: శ్రీ ఎం. రామచంద్రా రెడ్డి *

చందమామ నింగిలో ప్రణయ కలాపము లాడుతున్నాడు తారకలతో. మందమారుతము మత్తుగ వీస్తోంది. వీటిని అకళింపు జేసుకొని జగత్తు నిదురిస్తోంది. ప్రకృతి సుందరి క్రొత్తశోభతో నవనవలాడుతోంది.

ఆనంద్‌కు నిదురరాలేదు. ఈజీ చైర్‌లో వాలి పేకప్పుకేసి చూస్తు ఆలోచనా నిమగ్నుడయ్యాడు. ఎన్నోపిచ్చి ఊహాలు స్ఫురిస్తున్నవి. సిగరెట్టు వెలిగించాడు. ఆలోచనలకు అంతుచిక్కలేదు. మరోసిగరెట్టు... సిగరెట్ల ధూమముతో మరో లోకాన్ని సృజించుకొన్నాడు. తనచుట్టు నాలుగుగోడలమధ్య, ఈ నవలోకములో సైన తన ఆలోచనలు నిరంతరాయముగ నివృత్తి కాగలవేమోనని తృప్తి పడ్డాడు.

అటుయిటు పచార్లు చేయసాగాడు.

ఇంతలో గోడగడియారము పన్నెండుగంటలు కొట్టింది. అతని ఆలోచనలకు అంతరాయము కలిగిస్తూ... కాదు, అతని బేలతనానికి అమాయత్వానికి వెకిలిగా నవ్వింది. ఆనంద్ దానివైపు జాలిగా చూచాడు. అందరు యిలాగే తమవృత్తిలో లోపములేకుండ నిర్వహిస్తే ఈ సమాజము, ప్రజాస్వామ్యము ఎంతో బాగుపడేదేమోనని నవ్వుకొన్నాడు.

ఆలోచనా తరంగాలు ఉవ్వెత్తున లేస్తున్నాయి ఆ ఆలోచనలకు పరిష్కారమార్గము కావాలి. ఆత్మకు శాంతిచేకూరాలి. అలా అని ఆత్మవంచన చేసుకోకూడదు.. బీరువా తెరచి కస్తూరీ రాసిన ఉత్తరాన్ని మరోసారి చదువసాగాడు.

ప్రియమైన ఆనంద్!

మీకురాసిన ఉత్తరములలో యిది ఆఖరిదనుకుంటా అసలు యీ వుత్తరము కూడ రాసే పరిస్థితిలో లేను అయిన మీ మీదగల మమత, మమకారముచే, అనురాగ బంధితురాలైనందున ఎలాగో ఓపికతో రాస్తున్నాను. ఏమిటిలా రాస్తున్నదని ఆశ్చర్యపోయి వుంటారని నాకు తెలుసు. ఇదివరకే మీ నిర్మల హృదయములో కల్లోలము చెలరేగి వుంటుంది. ఇది కల్పిస్తున్నది నేను కాదు. పరిస్థితులు. వాటికి మనము బానిసలము కాదని చెప్పగలరా? అసలు విషయము చెప్పలేదని ఆదుర్దతో కాదు ఆవేదనతో సెగలు గ్రక్కుతున్నారు కదూ!

ఏమని చెప్పను. ఏమనిరాయను ఆనంద్. ఆనందమైన మీ మూర్తిమత్త్వమునకు నేను మృత్యుదేవతలా ప్రతీకనయ్యాను.

ఇక చదవండీ!! మీరు పెళ్ళిచూపులకు వచ్చి వెళ్ళిన తరవాత వారము రోజులకు మాదగ్గర బంధువట రమేశ్ అనే అతను విశాఖనుండి యిక్కడికి బదిలీ అయి వచ్చాడు. ఉద్యోగరీత్యా నెలకు ఐదువందలరూపాయలు జీతము. అతనికిచ్చి నన్ను ముడిపెట్టాలని చూస్తున్నారు తల్లిదండ్రులు.

ఏమండీ! మీవల్లు కంపరమెత్తి వుంటుంది. అచేతనావస్థకు దిగజారినారేమో? మాటాడరేమండీ!... అసలు విషయము విపులముగా చెప్పక చిత్రవధ చేస్తున్నానేమో? ..ఆఁ ..ఆయనకు కట్నము అక్కర్లేదు. పైగా

(61వ పేజీ తరువాయి)

తల్లితండ్రులే తప్పుడుతోవ తొక్కి పెడదారిపడితే అది చూచి తనయుడు ఆ అడుగుల్ని మడుగు లొత్తి నేర్చుకున్నాడంటే ఆశ్చర్యమేముంది.

♦ ♦ ♦ ♦

నిద్రలేవగానే డైలీ న్యూస్ పేపరందుకున్నాను. మధ్య పేజి చూడగానే నాకళ్ళు చెమ్మగిల్లి. బైర్లుకమ్మాయి.

'మొన్నటి ఆసామి. జేబుకత్తిరింపు గురించి అలాంటివి యింకా ఎన్నో దౌర్జన్యాలు జరిగినవని, అన్నింటిలోను ప్రముఖవ్యక్తిగా, గూడుపుఠాణి నడుపుతున్న నరహరికి జైలుశిక్ష' అని వుంది.

ఇంట్లో దొంగతనాలే ఊళ్లదోపిడీలకు గట్టి పునాదులు వేస్తాయని ఋజువుచేశావా నరహరి! ఎప్పటికైనా నరహరి శిక్షార్హుడే!

ఈ శిక్ష ఏనాడో పొందివుండవలసి వచ్చింది అది ఈనాడు జరుగుతోంది. నాకుమాత్ర సంతోషంగానే వుంది :

[మనవి-ఇందులో సంఘటనలు నిజమనుకొన్న వారికి చేదుగా వుండవచ్చు. కల్పిత మనుకొన్నవారికి మరీ చప్పగా కనిపించవచ్చు. ఏమైనా ఇది ఒకర్ని ఉద్దేశించి వ్రాసినది కాదు — రచయిత]

కన్యాశుల్కము కింద కొంత డబ్బుముట్ట చెప్పాతారట దాంతో తల్లిదండ్రులు మనసు మార్చుకొన్నారు ఆనంద్.

అతనితో నాకీసంబంధము అక్కర్లేదనిఎన్నోవిధాల ప్రయత్నించాను. చిన్న పోరాటము సల్పాను... కానీ... నేను ఓడిపోయాను. ఒక్క మాటలో ఆ రమేశ్ చరిత్ర చెప్పాలంటే త్రాగుడు, జూదరి స్త్రీలోలుడు-పట్టపగలే అక్కడ ఆఫీసులో లేడిటైపిస్టుతో ఏదో... అందుకని ఈ మూలకు పీకి పారేశారు. ఈ విషయాలెన్ని అమ్మ నాన్నకు చెప్పిన వినిపించుకోవడము లేదు.

ఆయన పెద్ద ఆఫీసరు. వయసులో వున్న కుఱ్ఱవాడు ఒక వేళ అలా ఏదో ప్రవర్తించి యుండవచ్చునేము, పెళ్ళైయితే మారిపోతారు లేమ్మా! ఆ మాత్రము అతని మార్చేశక్తి నీలో లేకపోతె నీవు కాపురమేమి చేస్తావు? గృహిణిగా రాణించిగలవా! అని సమర్థిస్తున్నారు. అమ్మ నాన్న.

మీ మీదగల నా ఆశాసౌధాలు పునాదిసహితం లేకుండ నిర్మూలమై పోయాయి. మన అనురాగా బంధాల మధ్య కంచుగోడలు నిర్మింపబడ్డాయి. వాటిని భేధించి యిరు హృదయాలేకము కావడం సత్యదూరమేనని విశ్వసించినట్లు ఆంతరంగము వెలిబుచ్చుతున్నది ఈ బాధల సంకెళ్ళనుండి విముక్తి కలిగే దెలా ఆనంద్!!

కాలము మారింది. నాగరికత హెచ్చింది. రాకెట్ల యుగము వచ్చింది. మనుషులు అప్ టు డేట్ 'గాఫాషన్'ల బురికీల్లో మసబుతున్నారు. నవజీవన చైతన్యాన్ని హర్షిస్తున్నారు. కానీ...మానవత్వం అగుపించలేదు, అది మసిబారిపోయింది ఆనంద్.

ఇపుడు నన్నేమి చేయమంటారు. నామీదదయవుంచి ఒకసారి వచ్చి వెళ్ళండి. ఇక్కడ పరిస్థితులు మెరుగు పడునను ఆశతో అర్థిస్తున్నాను. మీరు వచ్చేది ఆలస్యమైతే పరిస్థితులెలా వుంటాయో అగమ్యగోచరం.

ఇట్లు
కన్నీళ్ళతో పునీత మౌతున్న మీ కస్తూరి.

ఆనంద్ గుండెల్లో అగ్ని పర్వతాలు బ్రద్దలయ్యాయి. ఆ అగ్నిజ్వాలలు భావతరంగాలలో నాటుకొని అణుకణువున ఆవేదనతో ప్రజ్వరిల్లాయ్. పిచ్చివానిలా జుత్తు పీక్కుంటూ కస్తూరీ-అని మంచంమీద వాలిపోయాడు.

కొంత సేపటికి మామూలుస్థితికి వచ్చాడు. ఏమిటి ఈ లోకం తీరు. అసలు కట్నము మేమివ్వమని అడగలేదే? వారే అభిమానముతో రేడియో, వాచ్, చైన్ ఏదో డబ్బులిచ్చుకుంటామన్నారు. సరే అన్నాము. అంతకంటే మేమాత్రము వారినుండి ఆశించలేదె! మరి యిప్పుడీ నాటక మేమిటి? పోనీ...ఆ కట్నము యివ్వలేము. ఈ సంబంధము మీ కిష్టమా? అని ఉత్తరము ముక్కరానీ పడేయకూడదు? !

ఆశలు విచ్చి, ఆశయాలు విరజిమ్మునపుడెందుకు చిందుతారు విషబిందువులు. మనసులు కలసి, మనువు కుదిరేటప్పుడు మమగడకు ఎదురు దెబ్బతీసారు. ప్రారంభోత్సవ సమయములో కూలిపోయె బ్రాజెక్టుల్లా.


చిరకాల మన్నిక - అతి ప్రకాశవంతమైనది - నవీన పనితనము - చక్కని అమరిక.




నోవెల్ వజ్రములు

విశిష్ఠతకు ప్రసిద్ధిచెందినది.

మా వజ్రములకు గ్యారంటి ఇవ్వబడును.

తయారించువారు

**NOVEL DIAMOND WORKS**

**WEST RANI St., : : TIRUCHIRAPALLI-8.**

అక్కట! ఏమిటీ విధివైపరీత్యము. భగవాన్!! ఈ జీవితనాటక రంగములో ఎన్ని వైవిధ్యాలుగల పాత్రల్ని సృష్టించి దర్శకత్వము నెరపుతున్నావు. ఎన్ని హృదయాలను భగ్నంచేస్తున్నావు. ఎందర బ్రతుకులు దగ్ధం చేస్తున్నావు?!

మేము నీ చేతిలో కీలు బొమ్మలమని నీ యిష్టము వచ్చినట్లు ఆడిస్తున్నావు. ఈ పాత్రను నేను పోషించలేనని మొరపెట్టుకుంటే నీవు వినవు. అలా ఒక్క నీవు అభూరిస్తేనే ప్రేక్షకులు ఆనందిస్తారని దర్శకుడు నటునిచేత వేషాలు వేయించినట్లు నువు మాచేత వేయిస్తున్నావు. నటుడు అన్నింటికి సంసిద్ధుడే! కానీ!! మేము అలా పోషించ లేమంటే నటునికి అన్ని లక్షణాలు వుండితీరాలని ఒప్పిస్తావు. అప్పటికి వినకపోతె తుదకు నా దర్శకత్వమునుండి తీసిపారేస్తానంటావు. అప్పుడు విధిగా ఒప్పుకోక తప్పదు కదా భగవాన్! అందుకే జీవితవలయాల్ని ఎందరో ఎన్నో విధాలుగా లాక్కుపోతున్నారు అందరిలో నే- ఒకర్నని చెప్పుటకు సందేహించను.

*Always ... Insist on. ...*

SRP BANIANS TIRUPUR-4

MARK OF SEAL

**Regd No: 244553**

**'MARUTHI' & 'ESSARPEE'**

**Products of Banians & Bra.**

: :

*Wanted Agents for Andhra State*

—— PARTICULARS FROM ——

**ESSARPEE KNITTINGS**

**10/25 Mohamadan St. TIRUPUR-4**

అయినా కస్తూరి వేరొకరి గుండెల్లో దేవతగా రూపొందటానికి వీల్లేదు. ఎలా ఔతుంది? ఈ ఉత్తరము చూస్తే దేవతకాదు. దెయ్యము మారుతుందని ఊహించుటలో సందేహమేమున్నది.. ఔను ఊహాలకు అవదులేవి అందుకే దూరతీరాలకు వాటితోపాటు మనల్ని తీసుకుపోయి ఎప్పుడో ఎక్కడో అధోగతికి తీసుకొస్తాయి... ఇలా ఆలోచించుకొని పోతున్నాడు ఆనంద్.

క్రొత్తలో కొన్ని సృష్టించుకొన్నందుకు కాబోలు ఆనంద్ ఊహాలు పరిధులు దాటి పరిభ్రమిస్తున్నవి.

ఈ త్తరమువచ్చి రెండురోజులైంది, కస్తూరీనుండి ఆనంద్ అమ్మనాన్నకు చెప్పాడు.

'మనకు వాగ్దానముచేసి మరొకరికి ఎలామాటయిస్తారు. అయిన పిల్లవుండే చోటికి యీ కాలంలో ఎంతోమంది వచ్చిపోతుంటారు. అంతమాత్రాన అమ్మాయి అపార్థము చేసుకొని నీమీద మక్కువచేత రాసివుంటుంది. ఈ మాత్రం కంగారు పడితే లాభమేముంది? మరునాడు వుదయం తొమ్మిదిగంటలకు మైలుకి వెళ్లుదువులే. అన్నారు ఆనంద్ అమ్మనాన్నగారు.

ఉత్తరము వచ్చినరోజే వెళ్ళోస్తానంటే అమావాస్య మరుసటిరోజు పాడ్యమి. ఆటంకము కల్గించారు.

'అక్కడ ఓ అబల ఆపదలో వుంటే ఇంకా వీరి చాధస్తాలు మరీను ఛీ...ఛీ...ఒక వేళ వుత్తరము రాసినట్లు కస్తూరి తల్లిదండ్రులకు తెలిసి వాళ్ళేమైన బాధపెట్టివుంటే ఏ అఘాయిత్యానికి పూనుకుంటుందో?! రేపు ఏమైన సరే వెళ్ళి తీరాల్సిందే' నిశ్చయించుకొన్నాడు ఆనంద్.

తన మధుర భావాల్లో మరొక్కసారి తళుక్కున మెరిసింది కస్తూరి.

♦ ♦ ♦ ♦

ఆరోజు పెళ్ళిచూపులు. అందరు కూర్చున్నారు హాల్లో కస్తూరిని తల్లి అలంకరించి తీసుకొచ్చింది. ఎదురుగా కూర్చోబెట్టారు. తలకు స్నానముచేసింది. పొడుగాటి కురులు, తుమ్మెదబారులై గాలి అలలమీద తేలియాడుతున్నాయ్. సన్నజాజులు వెదజల్లుతున్న పరిమళాలు ఉచ్ఛ్వాసనిశ్వాసల్లో కలిసి మత్తెక్కిస్తున్నవి. తెల్లనిచీరకు సరిపడే జాకెట్. వాటిపై అక్కడక్కడ పూలగుత్తులు ఆకర్షిస్తున్నాయి.

WECO MOTORS & PUMPS

- Excellant Performance
- Low Current Consuption.
- Long Life.



OUR RANGE OF PRODUCTS

- Electric Motors.
- Centrifugal Pumps
- Domestic Pumps
- Monoblock Sets

MANUFACTURERS

WAKEFIELD ENGINEERING COMPANY

POST BOX NO. 847

PEELAMEDU, COIMBATORE-4.


కస్తూరి కళ్ళలోకి సూటిగ చూశాడు. ఆ కళ్ళు కనుబొమల తీరు. తలచుకుంటే వళ్లు జలదరిస్తుంది. మందహాస చంద్రికలు మత్తెక్కిస్తాయి. లోనికి తోడుకొని వెళ్లేటప్పుడు ఆమె పాదాలను వీక్షించితే రాజహంస అడుగులున్నట్లు అనుభూతి కలిగింది. ఏ దేవకన్నెయో తనకు స్వర్గసీమద్వారము తెరచినట్లు ఆనంద సాగరములో ఉక్కిరిబిక్కిరి అయ్యాడు.

ఎంత సుకుమార సౌందర్యవతి. చదువు సంస్కారమునకు గుణము మేళవించిన కస్తూరి నవనీత హృదయములో ఈ పెల పోరాటమా?

ఆలోచన పరంపరలచే సొమ్మసిల్లిన ఆనంద్ ఉపశమనంకోసం సిగరెట్టు కాల్చాడు.

ప్రశాంతముగ దమ్ములు పీల్చాడు.

ఆ గదినంత నిశ్శబ్దము బంధీ చేసుకొంది.

ఆనంద్ ఆలోచనముద్రలతో నిద్రాదేవిని ఎప్పుడు కౌగిలించాడో? !!

ఉదయం ఎనిమిదన్నర గంటలకు ప్రయాణమునకు సిద్ధమయ్యాడు ఆనంద్.

ఇంతలో పోస్టుమాన్ కవరు యిచ్చి వెళ్ళాడు.

వల్లని గుర్తులను జూచి నివ్వెరపోయాడు,

—వియ్యంకులకు నమస్కారములు, మీకు కస్తూరి రాసిన ఉత్తరమువలన యిక్కడి పరిస్థితులు అవగాహన అయివుంటాయి. దురాశలోనులై కస్తూరిని రమేశ్‌కు ముడిపెట్టాలని నిశ్చయించాము. బలత్కరించాము. మీకు వుత్తరము రాసిన ఆ చూకీ తెలిసినందున మీరు తప్పక వస్తారని కథ అడ్డము తిరుగుతుందని మరుసటిరోజె ముహూర్తము నిశ్చయించాము. అందు...కని..ఆరాత్రే.. కస్తూరి ..'నిశ్చలమైన నీటిలో రాయివేసి అలలు లేపినట్లు ప్రశాంతమైన మీ కుటుంబములో కల్లోలము చెలరేపాము. ప్రతిఫలముగ చెట్టంత బిడ్డను, చేతులార నాశనము చేసుకొన్నాము. మాకే శిక్షతగినదే. మమ్మల్ని క్షమించగలరు? ఇదీ కస్తూరి తండ్రిరాసిన వుత్తరములోని సారాంశము, కారుచీకటి క్రమ్ముకొన్నది. గుండెల్లో ఆవేదనదహించింది. నాడుల్లో ఉద్రేకముతో ఊగిపోయాడు ఆనంద్ తీరనిబాధ నిలువెల్లరగిలింది. చావు బ్రతుకుల మధ్యనున్న పక్షిలా విలవిల్లాడుతు క...స్తూ...రీ అని గావుకేకతో నేలపై కుప్పగ కూలిపోయాడు ఆనంద్.

[ఈ కథ నా స్వంత రచన_ఎట్టి అనువాద అనుకరణము —దని దృఢముగా హామీయిస్తున్నాము.
మరియు భావములు కేవలము కల్పితాలు]